# ఎన్నికల ఖర్చులకు బడే నాగజ్యోతికి రూ. 5 లక్షలు ఇచ్చిన మంత్రి సత్యవతి, రెడ్కో చైర్మన్



ములుగు, ఆగష్టు 22:(నేటినిజం ప్రతినిధి): ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపు కోసం కృషి చేస్తానని గిరిజ సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా సీఎం కేసీఆర్ ప్రకటించడంతో ఆమెకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. తన నెల జీతం 3 లక్షల 50 వేల చెక్కును అభ్యర్థి నాగజ్యోతికి అందజేశారు. అలాగే రెడ్కో చైర్మన్ సతీష్ రెడ్డి నెల జీతాన్ని లక్షా 50 వేల రూపాయల చెక్కును నాగజ్యోతికి అందజేశారు.

కాగా, జిల్లా పరిషత్ చైర్ పర్సన్‌గా కొనసాగుతున్న బడే నాగజ్యోతి మంగళవారం హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని మంత్రుల నివాసంలో మంత్రి సత్యవతిని తన చాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ తన నెల జీతాన్ని ఎమ్మెల్యే అభ్యర్థి నాగజ్యోతి గెలుపు కోరుతూ 3లక్షల 50 వేల రూపాయల చెక్కును ప్రోత్సాహకంగా అందజేశారు. నాగజ్యోతి గెలుపు కోసం తాము వెన్నంటే ఉంటూ గెలుపు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# మూడోసారి కూడా బీఆర్ఎస్‌దే విజయం : ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

జయశంకర్ భూపాలపల్లి, ఆగష్టు 22: వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ 100 స్థానాల్లో పైగా గెలుపొంది మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మంగళవారం

జిల్లా కేంద్రంలోని ఘనపురం మండలం గాంధీనగర్ వద్ద బీఆర్ఎస్ శ్రేణులు ఎమ్మెల్యే గండ్రకు ఘన స్వాగతం పలికారు. గాంధీనగర్ నుంచి భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..రాష్ట్రంలో ప్రతిపక్షాలకు ఎలాంటి ఏజెండా లేదు. వారికి పని చేసే ప్రభుత్వాన్ని విమర్శించడం తప్పా మరో పని లేదన్నారు. విమర్శలు చేయడం తప్పు కాదని, వ్యక్తిగత స్వార్థంతో కాకుండా సహేతుకమైన విమర్శలు చేయాలని హితవు పలికారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టి అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీకి గెలుపు బాటలు వేస్తాయన్నారు.

# కాళేశ్వరం వద్ద పెరుగుతున్న గోదావరి వరద ఉధృతి.. అన్నారం బరాజ్‌లో 6 గేట్లు ఎత్తి దిగువకు నీటి విడుదల

కాళేశ్వరం, ఆగష్టు 22: కాళేశ్వరం దగ్గర గోదావరి నదికి వరద ఉధృతి పెరుగుతున్నది. ఎగువన కురిసిన వర్షాల వల్ల కాళేశ్వరంలోని గోదావరి పుష్కర ఘాట్ వద్ద నదీ ప్రవాహం ఎక్కువవుతోంది. పై నుంచి 4.87 క్యూసెక్కుల ప్రవాహం వస్తూ 9.80 మీటర్ల ఎత్తుతో లక్ష్మి బరాజ్ వైపు పరుగులు తీస్తున్నది. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లోని అన్నారం బరాజ్‌లో 6 గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. బరాజ్ ఇన్‌ఫ్లో 15,468 క్యూసెక్కులు ఉంది. ఈ బరాజ్‌లో నీటి నిల్వ సామర్థ్యం 10.87 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 8.44 టీఎంసీల నీరు నిలువ ఉంది. లక్ష్మి బరాజ్‌కు ఇన్‌ఫ్లో బాగా పెరగడంతో మొత్తం గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ఈ విషయాన్ని భారీ నీటి పారుదల శాఖ డీఈఈ సురేశ్ తెలిపారు. లక్ష్మిబరాజ్‌లో ప్రస్తుత నీటి మట్టం 5.70 మీటర్లుగా ఉందని ఆయన చెప్పారు.

# 'బిఆర్ఐసిఎస్' ('బ్రిక్స్') పదిహేనో శిఖర సమ్మేళనంలో పాలుపంచుకోవడం కోసం గ్రీస్ కు బయలుదేరిన ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, ఆగష్టు 22:దక్షిణ ఆఫ్రికా అధ్యక్షుడు శ్రీ సిరిల్ రామఫోసా ఆహ్వానించిన మీదట నేను 2023 ఆగస్టు 22 వ తేదీ నుండి 24 వ తేదీ వరకు 'బిఆర్ఐసిఎస్' ('బ్రిక్స్') పదిహేనో శిఖర సమ్మేళనం లో పాలుపంచుకోవడం కోసం దక్షిణ ఆఫ్రికా గణతంత్రాన్ని సందర్శించనున్నాను. దక్షిణ ఆఫ్రికా అధ్యక్షత న జోహాన్స్ బర్గ్ లో జరుగనున్న పదిహేనో బ్రిక్స్ శిఖర సమ్మేళనం ఇది.

బ్రిక్స్ వివిధ రంగాల లో ఒక బలమైన సహకారం సంబంధి కార్యక్రమాల పట్టిక ను అమలు పరుస్తోంది. గ్లోబల్ సౌథ్ దేశాలు అన్నింటా చేపట్టితీరవలసినటువంటి అభివృద్ధి కార్యక్రమాలు మరియు బహుళ పార్శ్విక వ్యవస్థ లో సంస్కరణలు సహా సమస్యాత్మక అంశాలపై చర్చించడం మరియు పర్యాలోచన జరపడం కోసం బ్రిక్స్ ఒక వేదిక వలె మారింది అనే విషయానికి వేం ప్రాధాన్యాన్ని ఇస్తున్నాం. భవిష్యత్తు లో ఏయే రంగాల లో సహకారం అవసరమో అనేది గుర్తించడం తో పాటు గా సంస్థాగత అభివృద్ధి పై సమీక్ష ను జరపడం కోసం ఒక ప్రయోజనకారి అవకాశాన్ని ఈ శిఖర సమ్మేళనం అందించనుంది.

జోహాన్స్ బర్గ్ లో నేను మకాం పెట్టిన కాలం లో, బ్రిక్స్ శిఖర సమ్మేళనం సంబంధి కార్యక్రమాల లో భాగం గా నిర్వహించే 'బ్రిక్స్-ఆఫ్రికా అవుట్ రీచ్ ఎండ్ బ్రిక్స్ ప్లస్ డైలాగ్' కార్యక్రమం లో కూడాను నేను పాలుపంచుకోనున్నాను. ఈ కార్యక్రమం లో భాగం పంచుకోవలసింది గా ఆహ్వానించినటువంటి అనేక అతిథి దేశాల తో భేటీ కావాలని నేను ఆశపడుతున్నాను.

జోహాన్స్ బర్గ్ కు విచ్చేసే నాయకుల లో కొంత మంది తో ద్వైపాక్షిక సమావేశాల లో పాలుపంచుకోవాలని కూడా నేను ఉత్సుకత తో ఉన్నాను.

గ్రీస్ ప్రధాని శ్రీ కిరియాకోస్ మిత్సోతాకిస్ ఆహ్వానించిన మీదట, 2023 ఆగస్టు 25 వ తేదీ న దక్షిణ ఆఫ్రికా నుండి పయనమై గ్రీస్ లోని ఏథెన్స్ కు పయనమవుతాను. ఈ ప్రాచీనమైనటువంటి దేశాని కి ఇది నా తొలి యాత్ర కానుంది. నలభై సంవత్సరాల అనంతరం గ్రీస్ ను సందర్శిస్తున్న ఒకటో భారతదేశం ప్రధాన మంత్రి ని అయ్యే గౌరవం నాకు లభించనుంది.

మన రెండు నాగరకత ల మధ్య గల సంబంధాలు రెండు వేల సంవత్సరాల కంటే పురాతనం అయినటువంటివి. ఆధునిక కాలం లో, ప్రజాస్వామ్యం, చట్టబద్ధ పాలన మరియు బహుళవాదం ల యొక్క తాలూకు ఉమ్మడి విలువ ల ద్వారా మన సంబంధాలు బలపడ్డాయి. వ్యాపారం మరియు పెట్టుబడి, రక్షణ, సాంస్కృతిక సంబంధాలు మరియు ఇరు దేశాల మధ్య ప్రజల మధ్య పరస్పర సంబంధాలు వంటి వివిధ రంగాల లో సహకారం మన రెండు దేశాల ను మరింత చేరువ కు తీసుకు వస్తోంది.

బహుముఖీనమైనటువంటి మన సంబంధాల లో ఒక క్రొత్త అధ్యాయం గ్రీస్ కు నేను జరిపే యాత్ర తో ఆరంభం అవుతుందని నేను ఆశిస్తున్నాను.

# గుడిచెరువు అభివృద్ధి, సుందరీకరణ పనుల్లో వేగం పెంచాలి- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 22:(నేటనిజం ప్రతినిధి): వేములవాడ గుడి చెరువు అభివృద్ధి, సుందరీకరణ పనుల్లో వేగం పెంచి, అక్టోబర్ మొదటి వారంలోగా పనులు పూర్తయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పర్యాటక శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన వేములవాడ పట్టణంలోని గుడిచెరువు అభివృద్ధి పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 12 కోట్ల రూపాయలతో పట్టణ ప్రజల సౌకర్యార్థం ఈ గుడి చెరువును అభివృద్ధి, సుందరీకరణ పనులు చేపడుతున్నామని తెలిపారు. సాధ్యమైనంత ఎక్కువమంది లేబర్స్ తో రెండు షిఫ్టుల్లో పనులు చేపట్టి, అక్టోబర్ మొదటి వారంలోగా బతుకమ్మ పండుగకు ముందే అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత కాంట్రాక్టర్ ను ఆదేశించారు. పనుల పురోగతిపై ప్రతీ శనివారం సమీక్ష నిర్వహిస్తానని, ఎప్పటికప్పుడు పరిస్థితిని తనకు తెలియజేయాలని అన్నారు. గుడి చెరువు మధ్యలో వాటర్ ఫౌంటేన్ పెట్టవచ్చా లేదా అనే అంశాన్ని పరిశీలించాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో ఏమైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, పనుల్లో జాప్యం జరగకుండా, గడువుకు ముందే పనులు పూర్తిచేసేలా ప్రణాళిక రూపొందించుకుని, ఆ దిశగా పనులు పూర్తి చేయాలని అన్నారు.

ఈ సందర్శనలో వీటీడీఏ కార్యదర్శి సమ్మయ్య, ఎస్టేట్ అధికారి సత్యనారాయణ, తహశీల్దార్ మహేష్ కుమార్, మున్సిపల్ కమీషనర్ అన్వేష్, పర్యాటక శాఖ ఏఈ అనూష, కాంట్రాక్టర్ సతీశ్, తదితరులు ఉన్నారు.

# త్వరలో మురుగునీటి శుద్ధి కేంద్రం ఏర్పాటు.. బుగ్గన

అమరావతి, ఆగష్టు 22: కర్నూలు పట్టణంలోని జోహారాపురం దగ్గర నగరంలోని మురుగు నీటిని శుభ్రపరిచి నదిలోనికి చేరవేయుటకు దాదాపు 124 కోట్ల రూపాయలతో త్వరలో మురుగునీటి శుద్ధి కేంద్రం (ఎస్టిపి) ప్లాంట్ ను కూడా ఏర్పాటు చేయబోతున్నామని రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ తెలిపారు. కర్నూలు నగరంలోని లేబర్ కాలనీ (రోడ్ నంబర్ 2, వెంకటరమణ కాలనీ సమీపంలో) 16.93 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన కాలుష్య నియంత్రణ మండలి జోనల్ కార్యాలయం, ప్రయోగశాల నూతన భవనంను మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ప్రారంభించారు. కర్నూలు నగరంలోని లేబర్ కాలనీ(రోడ్ నంబర్ 2, వెంకటరమణ కాలనీ సమీపంలో) నూతనంగా నిర్మించిన ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి జోనల్ కార్యాలయం, ప్రయోగశాల నూతన భవనంను రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, కర్నూలు ఎంపీ డాక్టర్ సంజీవ్ కుమార్, నంద్యాల ఎంపీ పోచ బ్రహ్మానంద రెడ్డి, కాలుష్య నియంత్రణ మండలి మెంబర్ సెక్రెటరీ శ్రీధర్, జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ? కర్నూలు నగరపాలక సంస్థ కర్నూలు నగరంలోని లేబర్ కాలనీ(రోడ్ నంబర్ 2, వెంకటరమణ కాలనీ సమీపంలో) 1213 చదరపు గజాల స్థలాన్ని ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలికి కేటాయించగా, ఆంధ్రప్రదేశ్ స్టేట్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఐఖూఖఊఅఐ) వారి పర్యవేక్షణలో సొంత నిధులను సమకూర్చుకుని పూర్తి చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పర్యావరణంపై ప్రత్యేక శ్రద్ధ వహించి మార్పులు తీసుకుని వచ్చారన్నారు. భవనానికి డాక్టర్ వైఎస్సార్ పర్యావరణ భవనంగా నామకరణం చేశామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కాలుష్య కారక వ్యర్థాల నియంత్రణలో భాగంగా చర్యలు చేపట్టడం జరుగుతోందని, ఎక్కడా కాలుష్యం లేకుండా కాలుష్య నియంత్రణ మండలి ద్వారా అనేక చర్యలు చేపడుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్త పరిశ్రమలు పెద్ద ఎత్తున ఏర్పాటు చేస్తున్నదని, వాటిలో ఆధునిక టెక్నాలజీ అమలుతో కాలుష్యం తక్కువగా ఉండేలా చూడాలని, ఆ విధంగా పని చేసేలా కాలుష్య నియంత్రణ మండలి రెడ్, ఆరంజ్, గ్రీన్ కేటగిరీ వారీగా చర్యలు చేపడుతోందన్నారు. నియమాలు అధిగమిస్తే వెంటనే చర్యలు చేపడుతున్నామన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే అభివృద్ధిలో భాగంగా పరిశ్రమలు ఎంతో అవసరమని ఆ పరిశ్రమలలో కాలుష్యాన్ని నియంత్రించడం ముఖ్యమైన బాధ్యత అన్నారు.

అనంతరం కర్నూలు పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సంజీవ్ కుమార్, కాలుష్య నియంత్రణ మండలి మెంబర్ సెక్రెటరీ శ్రీధర్, జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన, పాణ్యం శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి, కర్నూలు శాసనసభ్యులు హాఫీజ్ ఖాన్, నగర మేయర్ బి.వై.రామయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, ఏపీఐఐసీ స్టేట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.గోవిందరాజు, ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ ఫెడరేషన్ అధ్యక్షులు రామలింగారెడ్డి. జాయింట్ చీఫ్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ కెవి రావు, సీనియర్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ రాజశేఖర్, ఈఈ ముని ప్రసాద్, సిబ్బంది గణేష్, వివిధ పారిశ్రామిక ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు తదితరులు పాల్గొన్నారు

# ఘోర రోడ్డు ప్రమాదం.. జీపు-ట్రక్కు ఢీకొని ఆరుగురు మృతి!

న్యూఢిల్లీ, ఆగష్టు 22: రాజస్థాన్ జైపూర్‌లో మంగళవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఎదురెదురుగా వచ్చిన ట్రక్కు, జీపు ఢీకొట్టుకున్నాయి. ఈ ఘటనలో ఆరుగురు దుర్మరణం చెందారు. మరో 11 మంది గాయపడ్డారు. ఇందులో మరికొందరి పరిస్థితి విషమంగా ఉంది. ఈ ఘటన దౌసా జిల్లా మండవార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. అల్వార్ నుంచి మహ్వా వైపు కూల్‌డ్రిక్స్ లోడ్‌తో వెళున్న ట్రక్కు.. మహ్వా నుంచి మండవార్ వైపు వెళ్తున్న జీపు ఎదురెదురుగా ఢీకొట్టుకున్నాయి. ఘటనలో నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు.

సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను మహ్వా కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తరలించారు. అక్కడ ఇద్దరు చికిత్స పొందుతూ మృతి చెందారు. గాయపడ్డ మరికొందరు జైపూర్‌కు తరలించినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఆయా వాహనాలను పోలీసులు జేసీబీ సహాయంతో తొలగించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# చాట్‌జీపీటీ తరహా ఏఐ టూల్స్‌తో వైట్ కాలర్ ఉద్యోగాలకు ముప్పు : ఐబీఎం సీఈవో

న్యూఢిల్లీ, ఆగష్టు 22:చాట్‌జీపీటీ గూగుల్ బార్డ్ వంటి జనరేటివ్ ఏఐ టూల్స్‌తో ఉత్పాదకత పెరిగినా బ్యాక్ ఆఫీస్, వైట్ కాలర్ ఉద్యోగాలకు ముప్పు వాటిల్లుతుందని ఐబీఎం చైర్మన్, సీఈవో అరవింద్ కృష్ణ అన్నారు. ఏఐ టెక్నాలజీ నాణ్యమైన జీవితాన్ని అందించగలదని పేర్కొన్నారు. ఏఐ బూమ్‌ను పెద్ద ఎత్తున ఉపయోగించుకోవాలని ఏఐ టెక్ దిగ్గజం యోచిస్తున్న నేపథ్యంలో అరవింద్ కృష్ణ ఈ వ్యాఖ్యలు చేశారు.

న్యూ టెక్నాలజీని యాక్సెస్ చేసుకునేందుకు సంస్థలకు సాయపడేలా ఐబీఎం ఇటీవల జనరేటివ్ ఏఐ ప్లాట్‌ఫాంలతో కూడిన వేదిక వాట్సన్‌ఎక్స్‌ను ఐబీఎం ఇటీవల ప్రవేశపెట్టింది. ఓ వార్తాసంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఐబీఎం చీఫ్ మాట్లాడుతూ తక్కువ మంది ఉద్యోగులతో చాట్‌జీపీటీ వంటి ఏఐ మోడల్స్ ఉత్పాదకతను అందించేలా సాయపడతాయని పేర్కొన్నారు.

ఏఐ టూల్స్ రాకతో ముందుగా బ్యాక్ ఆఫీస్, వైట్ కాలర్ ఉద్యోగాలపై ప్రతికూల ప్రభావం పడుతుందని తాను నమ్ముతున్నానని అరవింద్ కృష్ణ చెప్పుకొచ్చారు. అభివృద్ధి చెందిన ఎకానమీలను ప్రధానంగా ఆయన ప్రస్తావించారు. ఏఐ, ఆటోమేషన్ టెక్నాలజీతో ఐబీఎం 30 శాతం ఉద్యోగాలను రీప్లేస్ చేస్తుందని గతంలో తాను చేసిన ప్రకటనపైనా ఐబీఎం సీఈవో స్పందించారు. న్యూ టెక్నాలజీ ఆఫీస్ వర్క్‌పై ప్రభావం చూపుతుందని, ఇది ఐబీఎంలోనూ జరుగుతుందని స్పష్టం చేశారు. అరవింద్ కృష్ణ వివరణతో ఐబీఎంలో భారీ కొలువుల కోత తప్పదనే ఆందోళన వ్యక్తమవుతోంది.

# టిపిటిఎఫ్ సంఘ బలోపేతానికి తోడ్పడాలి..విష్ణువర్ధన్ రెడ్డి



మహబూబాబాద్, ఆగష్టు 22:(నేటినిజం ప్రతినిధి): తెలంగాణ ప్రోగ్రెస్ టీచర్స్ ఫెడరేషన్ పెద్ద వంగర మండల అధ్యక్షులు చిక్కాల సతీష్ ఆధ్వర్యంలో వివిధ గ్రామాల పాఠశాలల్లో టిపిటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది.

ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్ రెడ్డి , జిల్లా ఉపాధ్యక్షులు సోమరపు ఐలయ్య పెద్ద వంగర స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాల్గొని అనంతరం వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు మౌనం వీడి క్రియాశీల పోరాటాలకు సిద్ధమవ్వాలని కోరారు. టిపిటిఎఫ్ ఎప్పుడూ పోరాటాల ద్వారానే సమస్యలు సాధించబడతాయని నమ్మి పోరాటాల బాటలో ముందుంటుందని అన్నారు .ఉపాధ్యాయులు టీపిటిఎఫ్ సంఘానికి సభ్యత్వాన్ని ఇచ్చి సంఘ బలోపేతానికి తోడ్పడాలని కోరారు. విద్యా రంగ సమస్యల పట్ల ప్రభుత్వం సాచివేత ధోరణి అవలంబిస్తుందని మన ఊరు మనబడి పథకం కింద ఎంపిక చేసిన పాఠశాలలో సరియైన నిధులు విడుదల చేయకపోవడం వల్ల పాఠశాలల్లోని వివిధ పనులు నత్తనడకగా నడుస్తున్నాయని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 22 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికిని ప్రభుత్వం ఉపాధ్యాయ నియామకాలు చేపట్టడం లేదని తద్వారా అనేక పాఠశాలలో విషయ నిపుణుల కొరత ఉన్నదని అన్నారు. అంతే కాకుండా ప్రధానోపాధ్యాయుల పోస్టులు, మండల విద్యాశాఖ అధికారుల పోస్టులు జిల్లా విద్యాశాఖ అధికారుల పోస్టులు అన్నీ కూడా ఖాళీగా ఉండటం వల్ల ఇన్చార్జిలతో నిర్వహించడం వల్ల విద్యాశాఖ పర్యవేక్షణ అస్తవ్యస్తంగా ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో పెద్దవంగర మండల ప్రధాన కార్యదర్శి దేవేందర్ నాయక్, చింతల సురేష్ , వల్లల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.






# వర్జిన్ కోకోనట్ ఆయిల్తో చిన్నారులకు అత్యుత్తమ పోషణ




హైదరాబాద్, ఆగష్టు 22: చిన్నారులకు అత్యుత్తమ పోషణను పారాచూట్ అడ్వాన్స్‌డ్ వర్జిన్ కోకోనట్ ఆయిల్ అందించనుందని మారికో లిమిటెడ్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ సోమశ్రీ బోస్ అవస్తి తెలిపారు. తరతరాలుగా చక్కని సంరక్షణ, పోషణకు మారుపేరుగా ఉన్న పారాచూట్ అడ్వాన్స్‌డ్ ఇప్పుడు బేబీ శ్రేణిని సగర్వంగా ఆవిష్కరించిందన్నారు. ఏళ్ల తరబడి మహిళలకు నమ్మకమైనదిగా ఉన్న పారాచూట్ ఇప్పుడు శిశువుల సంరక్షణను కూడా అందిస్తోందన్నారు. నవజాత శిశువులకు సురక్షితమైనదిగా పేర్కొన్నారు. ఈ ఉత్పత్తులు ఆరు రకాలుగా.. అవి మసాజ్ ఆయిల్, పోషణతో కూడిన సబ్బు, షాంపూ, లోషన్, క్రీమ్, రిఫ్రెషింగ్ పౌడర్లు ఉన్నాయన్నారు. ఇవి శిశువుల సున్నితమైన చర్మానికి సరైన సంరక్షణను అందించడానికి రూపొందించామని తెలిపారు. అన్ని ఉత్పత్తులు వంద శాతం వర్జిన్ కోకోనట్ ఆయిల్ గుణాలతో సమృద్ధిగా ఉంటాయన్నారు. వీటిలో కొన్ని పోషకాలు సహజ మూలాలు తల్లి పాలలో కూడా ఉన్నాయని పేర్కొన్నారు.

ఈ బ్రాండ్ (పారాచూట్ అడ్వాన్స్‌డ్) స్వచ్ఛతను కలిగి ఉంటుందన్నారు. పారాచూట్ అడ్వాన్స్‌డ్ బేబీ మసాజ్ ఆయిల్ శిశువుల ప్రత్యేకమైన ఎదుగుదల, అభివృద్ధి అవసరాలను తీర్చడానికి ప్రత్యేకంగా రూపొందించబడిందన్నారు. ఈ ఉత్పత్తితో రోజువారీ మసాజ్ చక్కని బరువు, ఎత్తు, బలమైన ఎముకలు, కండరాలు పెరగటం వంటి మూడు ముఖ్య సూచికలకు అండగా ఉంటుందన్నారు. వంద శాతం వర్జిన్ కోకోనట్ ఆయిల్ సుసంపన్నమైన స్పర్శ, కొబ్బరి పాలు, లేత కొబ్బరి నీరు వంటి ఇతర సహజ పదార్థాల గుణాలతో, పారాచూట్ అడ్వాన్స్‌డ్ బేబీ శ్రేణి సున్నితమైన సమతుల్యతను కలిగి ఉంటుందన్నారు. ఇది మీ శిశువు సంపూర్ణ పెరుగుదల, అభివృద్ధికి భరోసా ఇస్తుందన్నారు. ప్రతీ ఉత్పత్తి డాక్టర్ సర్టిఫికెట్ పొంది శిశువులకు సురక్షితమైనదిగా ఉందన్నారు. ప్రారంభం నుంచి మీ శిశువు అవసరాలకు అనుగుణంగా సున్నితంగా రూపొందించబడిందని తెలిపారు. ఈ ఉత్పత్తుల శ్రేణిని ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మార్కెట్లలో పరిచయం చేస్తున్నామన్నారు. పిల్లల సంరక్షణలో ఈ ప్రతిష్ఠాత్మకమైన అధ్యాయాన్ని సెలబ్రేట్ చేసుకుంటున్నప్పుడు మాతో చేరమని ఆహ్వానిస్తున్నామని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా మార్కెట్లకు అనుగుణంగా రూపొందించబడిన ఈ ప్రత్యేకమైన ఆవిష్కరణలో ఆకర్షణీయమైన, హృదయాన్ని హత్తుకునే యాడ్ గ్రోబేబీగ్రో దాని ఆవిష్కరణ సారాంశాన్ని తెలుపుతుందన్నారు. పారాచూట్ అడ్వాన్స్‌డ్ బేబీ మసాజ్ ఆయిల్.. రోజువారీ మసాజ్‌తో తల్లి, బిడ్డల మధ్య ఉల్లాసభరితమైన సంభాషణ ద్వారా, సంతోషం, ప్రేమ, సంరక్షణ మధురమైన ఆప్యాయతను ప్రదర్శించే ఈ మనోహరమైన కథనం శిశువుల మెరుగైన ఎదుగుదలను సమగ్రంగా పొందుపరుస్తుందని తెలిపారు.






Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.